www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

గురువారం 13, జూన్ 2024 పేజీలు : 4

## విద్యా రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి


- పిల్లల చదువు తల్లిదండ్రులకు భారం కాకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది
- ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధనలు
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల



వివరాలు 2లో

# కరెంటు మంచిగా వస్తుందా..?

- ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ఎలా ఉంది..
- మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించే ఆలోచన చేస్తున్నాము
- రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీనవర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందటమే మా ప్రభుత్వ లక్ష్యం
- 6 గ్యారంటీల్లో ఐదు అమలు చేశాం
- మా ప్రభుత్వంలో ఉద్యోగులకు ప్రతినెల మొదటి తేదీన వేతనాలు
- బస్సులో ప్రయాణించి, మహిళలతో ముచ్చటించిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



2లో..

కరెంటు మంచిగా వస్తుందా? ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎలా ఉంది? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం సాయంత్రం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్లు మండలం జగన్నాధపురం వరకు సామాన్యుడిలా ప్రయాణం చేస్తూ స్థానికులను పలు అంశాలపై ఆరా తీశారు. సామాన్యుడిలా టికెట్ కొనుక్కొని పల్లె వెలుగు బస్సులో డిప్యూటీ సీఎం ప్రయాణించడం అందరి దృష్టిని ఆకర్షించింది. నాగులవంచ గ్రామానికి చెందిన జానమ్మ, అనంతమ్మలతో డిప్యూటీ సీఎం ముచ్చటించారు. డిప్యూటీ సీఎం ప్రశ్నలకు వారు ఇరువురు స్పందిస్తూ 'బడి, గుడి, పేరంటాలకు ఉచితంగా బస్సులో వెళ్లడం మూలంగా డబ్బులు మిగులుతున్నాయి, ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోంది' అని సంతోషంగా సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఉచితంగా ప్రయాణం చేసే మహిళలకు జారీ చేస్తున్న జీరో టికెట్ల విధానం గురించి కండక్టర్ శైలజను డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా మీడియాతో మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పలు అంశాలు వెల్లడించారు. ఫ్రీ బస్సులు వాడుకుంటున్న మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతున్నదని, కొత్తగా 300 పైగా బస్సులు కొనుగోలు చేశారని అన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ విస్తరణకు దోహదపడుతున్నదని ఆయన అన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ప్రయాణికుల సంఖ్య బస్సుల్లో పెరిగినందున కొత్త బస్సులు కావలసిన అవసరం ఏర్పడుతున్నదని డిప్యూటీ సీఎం వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీలో పెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వ పనితీరు ఉంటుందన్నారు.

ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్)



## ప్రజారక్షణే మా ధ్యేయం..

- యం. శ్రీనివాస్, ఐపియస్
- భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం
- మంచిర్యాల కలెక్టర్ సంతోష్
- ఎల్లంపల్లి రిజర్వాయర్‌లో డెమో

**జ్యోతి నగర్ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ పరిధిలో వర్షాకాలంలో కురుస్తున్న వర్షాల వలన లోతట్టు ప్రాంతాలలో, వరదలలో చిక్కుకున్న ప్రజలను రక్షించడం కొరకు ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఒక కానిస్టేబుల్ మరియు స్పెషల్ పార్టీ నుండి 20 మంది కానిస్టేబుల్ మొత్తం 44 మందికి హైదరాబాద్ నాగోల్ లోని ఎన్ డి ఆర్ ఎఫ్ శిక్షణ కేంద్రంలో వారం రోజులపాటు శిక్షణ ఇప్పించి సుశిక్షితులైన ఫ్లడ్ రెస్క్యూ టీం ఏర్పాటు చేశారు దానిలో భాగంగా బుధవారం ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఫ్లడ్ రెస్క్యూ టీం ముందస్తు అప్రమత్తతలో భాగంగా

మిగతా2 లో..

2లో..



## అర్హులైన పేదలందరకీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం..

- రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్): తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఐదు సంవత్సరాల్లో అర్హులైన పేదలందరకీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని

మిగతా2 లో..

## అందమైన అమ్మాయిలను ఎరేసి

# జేబులు ఖాళీ..

డేటింగ్ యాప్‌లో అబ్బాయిలను ట్రాప్ చేస్తున్న ముఠా అరెస్ట్..!




**శేరిలింగంపల్లి అక్షరం క్రైమ్ ప్రతినిధి:** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆన్‌లైన్ డేటింగ్ యాప్ ద్వారా అమాయక కస్టమర్‌లకు అందమైన అమ్మాయిలను ఎరవేసి పబ్బులకి పిలిచి లూటీ చేస్తున్న 7 గురు సభ్యుల ముఠాను మాదాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారివద్ద నుంచి 2 కార్లు, రూ. కోటి విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను డీసీపీ వినీత్ వెల్లడించారు. ఆకాశ్‌కుమార్, సూరజ్‌కుమార్, అక్షత్ నరుల, తరుణ్, శివరాజ్ నాయక్, రోహిత్‌కుమార్, చెర్కుపల్లి సాయికుమార్ లు ఢిల్లీలో డెవిల్స్ నైట్ క్లబ్ నడుపుతున్నారు. వీరంతా అమ్మాయిలను రిక్రూట్ చేసే ఆన్‌లైన్ యాప్‌లలో నమోదు చేసుకుంటారు.

2లో

# కరెంటు మంచిగా వస్తుందా..?







(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్ లో పాతర్లపాడు గ్రామానికి వెళ్లే బస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీల మేరకు అధికారంలోకి వచ్చి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన గంటలోపే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలకు ప్రారంభించామన్నారు. ప్రతినెల రూ. 300 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీకి చెల్లించడం వల్ల ఆ సంస్థ బలోపేతం అవుతున్నదని అన్నారు. కొత్త బస్సుల కొనుగోలు ఆర్టీసీ విస్తరణకు ఉచిత బస్సు పథకం ఎంతగానో దోహదపడుతున్నదని, గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉంటుందా? మూసివేస్తారా? అమ్మి వేస్తారా? ప్రతినెల జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదని, ఆర్టీసీ అమ్మేస్తారన్న వార్తలు కూడా వచ్చాయని, అలాంటి దుస్థితిలో ఉన్న ఆర్టీసీని ఉచిత ఆర్టీసీ పథకం ద్వారా ప్రజా ప్రభుత్వంలో ఆర్థికంగా బలోపేతం చేశామని తెలిపారు. ఆర్టీసీకి ఉన్న అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించడానికి ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ రూట్లల్లో బస్సుల అవసరం ఉన్నాయా కూడా సర్వే చేయిస్తున్నామన్నా ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచడానికి ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అందమైన అమ్మాయిలను ఎరేసి జేబులు ఖాళీ..

(మొదటి పేజీ తరువాయి)

**వీరి టార్గెట్ అందమైన అమ్మాయిలతోనే...**

అందమైన అమ్మాయిల ఫోటోలతో చాటింగ్ చేసి వీరు ఎంచుకున్న పబ్ కు రప్పిస్తారు. ఇక్కడ ఖరీదైన మద్యం తాగించి వచ్చిన లాభాలను వీరంతా కలిసి పంచుకుంటున్నారు. ఇలాంటి ముఠాలు ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలల్లో మోసం చేస్తున్నట్లు గుర్తించారు. ఇటీవల మాదాపూర్ లోని మోష్ పబ్ లో ఇలాంటి నిర్వాకం బయటపడింది. ముఖ్యంగా నష్ట స్థితిలో ఉన్న పబ్, గూగుల్ రేటింగ్‌లు చాలా తక్కువగా ఉన్నవాటిని ఎంచుకొని ఇలా మోసాలకు తెగబడుతున్నారు. ఇప్పటివరకు వీరు సుమారు 50-60 మంది కస్టమర్ల నుండి 30 లక్షల వరకు మోసం చేసినట్లు గుర్తించారు.

**యాప్‌లను ఉపయోగించి అబ్బాయిల జేబులు ఖాళీ**

ఈ మోసం కోసం వారు టిండెర్, హింజ్, బాంబెల్ యాప్‌లను వినియోగించినట్లు గుర్తించారు. సైబరాబాద్ సీపీ ఆదేశాల మేరకు మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఆకాశ్‌కుమార్, సూరజ్‌కుమార్, అక్షత్ నరుల, తరుణ్, శివరాజ్ నాయక్, రోహిత్‌కుమార్, చెర్కుపల్లి సాయికుమార్ అనే నిందితులను మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 8 స్మార్ట్ మొబైల్ ఫోన్లు, 2కార్లు దాదాపు రూ.కోటి విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ పీఎస్‌కు చెందిన జి.మల్లేష్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎన్.వెంకట రమణ, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్.జగన్, కేశవులు పాల్గొన్నారు.

# ప్రజారక్షణే మా ధ్యేయం..





(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదంలో ఉన్న వారిని ఏ విధంగా రక్షించాలని ఒక డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, మంచిర్యాల కలెక్టర్ బి సంతోష్ మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపీఎస్ గ హాజరై ఫ్లడ్ రెస్క్యూ టీం సభ్యుల ప్రదర్శనని వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం సిపి మాట్లాడుతూ...లి రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని, మంచిర్యాల జోన్ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలం లో కురుస్తున్న వర్షాలకు మంచిర్యాల జిల్లాలోని కొన్ని లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి అయి, ఆస్తి నష్టం మరియు పశువులకు ప్రాణ నష్టం జరుగుచున్నది. మనుషులు వరదలలో చిక్కుకుని ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇట్టి ఇబ్బందులను అధిగమించుటకు గాను మంచిర్యాల జిల్లా కలెక్టర్ బి. సంతోష్ అధ్వర్యంలో ఫ్లడ్ రెస్క్యూ టీం కు కావలసిన వస్తువులు కొనుగోలు చేయడం జరిగినది అని అన్నారు.లికలెక్టర్ మాట్లాడుతూ ..లి వర్షాకాలం ప్రారంభం కాబోతుంది కావున గత సంవత్సరంలో మంచిర్యాల జోన్ పరిధిలో లోతట్టు ప్రాంతాలలో జరిగిన సంఘటనలను పునరావృతం కాకుండా వరదల సమయంలో ప్రజలకు ఎవరు కూడా ఏలాంటి ఆపద జరగకుండా తక్షణమే వారిని కాపాడాలని ఉద్దేశంతో రామగుండం సిపి మంచిర్యాల డిసిపి కలెక్టర్ తో కలిసి ఒక టీం లా ఏర్పడి ఫ్లడ్ ఎక్విమెంట్స్ ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. శిక్షణ పొందినటువంటి టీం సభ్యులు భవిష్యత్తులో ఎవరైనా వరదలో చిక్కుకున్న, వరద నీరు ఉన్న ప్రాంతంలో చిక్కుకుపోయిన ఎక్కడైనా రాకపోకలు ఇబ్బంది కలిగే విధంగా చెట్లు పడిపోయిన వాటిని తొలగించడం కోసం శిక్షణ ఇవ్వడం జరిగింది. మంచిర్యాల జోన్ పరిధిలో ఎక్కడైనా ప్రమాదం జరిగినా ఇట్టి టీం వెంటనే అప్రమత్తమై ఎలాంటి ప్రాణనష్టం, ఎవరికి ఆపద కలగకుండా అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో జరిగిన విధంగా ఎలాంటి సంఘటనలు జరిగిన అన్ని రకాల ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్ గారు, గోదావరిఖని ఏసిపి రమేష్ మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్ ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, మంచిరాల రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ రామగుండం సిఐ అజయ్ బాబు, ఆర్ ఐ కు శ్రీనివాస్, వామనమూర్తి, దామోదర్, రామగుండం ఎస్ఐ సతీష్ హాజీపూర్ ఎస్సై సురేష్, %చీణ=ఖీ% టీమ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యా రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జూన్.12 /అక్షరం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సాధించిందని, పాఠశాలలకు అన్ని సదుపాయాలు కల్పించిందని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల పేర్కొన్నారు. జూన్ 12 పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా పాల్వంచ మండలం ప్రశాంత్ నగర్ ఎంపీపీ ఎస్ పాఠశాల, లక్ష్మీదేవిపల్లి మండలం కొత్తూరు ఎంపీపీ పాఠశాల, గొల్లగూడెం జిపిఎస్ పాఠశాల మరియు చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు ఏకరూప దుస్తులు పంపిణీ చేపట్టారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12 అంటేనే పాఠశాలలు ప్రారంభం మనందరికీ తెలుసు అని, సుమారు 50 రోజుల సెలవులు అనంతరం తిరిగి పాఠశాలలకు విద్యార్థులు వచ్చే రోజు చాలా ముఖ్యమైనదని తెలిపారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం చాలా సంతోషకరమని, బడిబాట కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నప్పటికీ ఈ సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నప్పటికీ, ఎన్నికల సంఘం కల్పించిన ప్రత్యేక వెసులుబాటుతో మూడు నెలలు ఎంతో కష్టపడి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలన్నిటికీ మరమ్మత్తులు చేపట్టామని తెలిపారు. గత కాలంలో జూన్ నెలాఖరు నాటికి పాఠ్యపుస్తకాలు పంపిణీ జరిగేదని కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి చొరవతో విద్యా సంవత్సరం మొదటి రోజే విద్యార్థులకు ఏక రూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ జరిగాయని తెలిపారు. ఖచ్చితమైన ప్రణాళిక ద్వారా మాత్రమే పాఠశాలలో మొదటి రోజున ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు విజయవంతం చేయగలిగామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 63 వేల మంది విద్యార్థులు విద్యార్థులకు కేవలం 20 రోజుల్లోనే తయారీ ప్రక్రియ పూర్తి చేసామని, దీనికోసం అధికారులు రాత్రింబవళ్లు కష్టించారని తెలిపారు. జిల్లాలోని 858 పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టామని. మరమ్మత్తుల కోసం 26 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. ప్రతి పాఠశాల గదులలో రెండు ఫ్యాన్లు రెండు లైట్లు, తాగునీరు, మరియు విద్యార్థిని, విద్యార్థులకు మరుగుదొడ్లు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశామని తెలిపారు. కేవలం నెలన్నర వ్యవధిలో 70శాతం పాఠశాలలు పనులు పూర్తి చేశామని, రానున్న 15 రోజుల్లో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పనులు పూర్తి అవుతాయని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా పాఠశాలలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, విద్యార్థులు తల్లిదండ్రులు కల్పించే వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఎంతో అనుభవం కలిగిన వారని ప్రతి ఒక్క విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. రాబోవు రోజుల్లో విద్యారంగంలో ఇంకా ఎక్కువ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లో మరే ఇతర పనులకు వెళ్లరాదని కలెక్టర్ కోరారు. విద్యార్థుల చదువు తల్లిదండ్రుల కు భారం కాకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధనలు ప్రభుత్వం చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం మండలం గొల్లగూడెం జిపిఎస్ పాఠశాల నందు బడిబాట కార్యక్రమం గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచికచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి, డి ఆర్డి ఓ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎంపీపీలు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరకీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

దానవాయిగూడెం, రామన్నపేట, పట్వారీగూడెం, కామంచికల్, పడమటి తండా, జాన్ బాద్ తండా, దారేడు గ్రామాల్లో మంత్రి పర్యటించారు. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో ఏ సభ్యుడికి రాని మెజారిటీ రఘురాంరెడ్డి కి వచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేస్తానని ఆయన తెలిపారు. అతికొద్ది రోజుల్లోనే అర్హులైన వారందరికీ తీపి కబురు అందుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత కరెంటు కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పాలేరు తన సొంత ఇల్లని, ప్రజలు ఇచ్చిన పదవితో వారి కోరికలు అన్నీ తీరుస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి శాసన మండలి సభ్యులు బాలసాని లక్ష్మి నారాయణ, రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులచే డాక్టర్ సి నారాయణరెడ్డి వర్ధంతి





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 12 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నృత్యకళానికేతన్ సేవాసంస్థ, జిల్లాసాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యాలయం నందు వేములవాడ పట్టణంలో డాఎం సి నారాయణరెడ్డి వర్ధంతి కార్యక్రమమును కళాకారులందరూ కలిసి జరిపారు. ముందుగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘనంగా సమర్పించి వారు రాసిన సినీ గీతాలను, పాటలను ఆలపించారు. అనంతరం కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ జ్ఞానపీఠ పురస్కార గ్రహీత పద్మభూషణ్ డాఎం సి నారాయణ రెడ్డి మన మధ్య లేకపోయినా వారు



రాసిన సినీ గీతాలు పాటలను మనం వింటూనే ఉన్నాము అని గుర్తు చేశారు. అలాగే డాఎం సి.నా.రె రాజ్యసభ నిధుల నుండి కళాకారుల కొరకు కళామందిరంతో వాడు సాహితీ సదనములు కూడా నిర్మించిన ఘనత వారికే దక్కినదని గుర్తు చేశారు. తదుపరి డాఎంసి.నా.రె జన్మస్థలమైన హనుమాజీపేట గ్రామంలోని కవితాకర్పూర క్షేత్రం నందు సాంస్కృతిక కార్యక్రమంలోయెల్ల పోశెట్టి,బొడ్డు రాములు శ్రావణ పెల్లి శ్రీనివాస్.వారాల దేవయ్య, మానువాడ లక్ష్మీనారాయణ, కనపర్తి హనుమాండ్లు,గుమ్మడి రాజేశం గౌడ్.బొడ్డు. రాములు.బొడ్డు.నారాయణ. సోమినేని.బాలు.మరియు చిలుముల రమేష్. మేకల కొమురయ్య .నాయిని సత్తిరెడ్డి. మామిండ్ల సత్తయ్య. పడిగెల స్వప్న. కోళ్ల లావణ్య .కోన రూప .పడేగల ప్రమీల. కల్లెడ లక్ష్మి .కళ్యాణ భాగ్య. కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ సౌరభాలను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు సినారె..





**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 12 (అక్షరం న్యూస్):** సాహితీ సౌరభాలను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు సినారె అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. బుధవారం వేములవాడ రూరల్ మండలం హన్మజీపేట గ్రామంలోని సుశిలా నారాయణరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కవితా కర్పూర క్షేత్రంలో మహాకవి జ్ఞానపిఠ పురస్కార గ్రహీత సింగిరెడ్డి నారాయణ రెడ్డి (సినారే ) వర్ధంతి వేడుకల్లో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..సినారే ఘాట్ లో నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఘనంగా సన్మానించారు..వారు మాట్లాడుతూ తెలంగాణ సాహితీ సౌరభాలను విశ్వంభరతో విశ్వవ్యాప్తం చేసి, తెలుగు కవితను మహెూన్నత స్థాయిలో నిలిపిన జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, ఆచార్య డాక్టర్ సినారె (సింగిరెడ్డి నారాయణరెడ్డి) అని అన్నారు..కవిగా,రచయితగా, గేయ కావ్య కృతికర్తగా, పరిశోధకుడిగా, విద్యా వేత్తగా, సినీ గీతాల రచయితగా తనదైన శైలిలో పద సోయగాలను ఒలికిస్తూ సాహితీ ప్రస్థానాన్ని కొనసాగించిన సృజనకారుడు సినారె అని అన్నారు.. ఆ మహనీయుడు మన ప్రాంతానికి చెందిన వాడు కావడం మనకు చాలా గర్వకారణం అన్నారు. కవులకు, కళాకారులకు ఎల్లలు లేవన్నట్లుగా సినారెకు మరణం లేదన్నారు.. మన ప్రాంతం గురించి వారు పాటల రూపంలో మన ప్రాంతం గొప్పదనాన్ని వివరించడం చాలా ఆనందదాయక మన్నారు..వారు 85 గ్రంథాలను రచించడం అంటే మాటలు కాదన్నారు. వారి రచనల ద్వారా ఎంతో మంది స్ఫూర్తి పొందారని పేర్కొన్నారు..సినారె కు ప్రభుత్వ పరంగా వర్ధంతి,జయంతి నిర్వహించడం, ట్యాంకు బండ్ పై వారి ప్రతిమలు ఏర్పాటుకు సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానున్నారు..రానున్న రోజుల్లో వారి గౌరవాన్ని పెంచే విధంగా కార్యక్రమంలు చేపడతమన్నారు..గతంలో సినారె రాజ్యసభ సభ్యులుగా ఉన్న సమయంలో ప్రభుత్వ విప్ జిల్లా పరిషత్ సభ్యులుగా ఉన్నపుడు వారి మధ్య జరిగిన విషయాలను గుర్తు చేశారు.. సినారె కు దేశంపై ఉన్న ప్రేమకు వారి పిల్లలకు పెట్టిన పేర్లే నిదర్శనం అన్నారు.. ఆ మహనీయులని గౌరవించుకోవడం ఈ ప్రాంత బిడ్డలుగా మనకు గర్వకారణం అన్నారు..వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు.

## అవార్డుల ధ్యాసే తప్ప రక్షణ చర్యలపై ఎన్టిపిసి యాజమాన్యానికి శ్రద్ధ లేదు..

**- మరణించిన కార్మికుని కుటుంబానికి 50 లక్షలు ఇవ్వాలి**

**- ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి**



**జ్యోతి నగర్ జూన్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** బుధవారం ఉదయం 6:30. గంటలకు 500 మెగావాట్లు ఆరవ యూనిట్ ఈ ఎస్పీ పాస్ డి దగ్గర పనిచేస్తున్న ఒడిసాకు చెందిన కార్మికుడు అర్జున్ మారండి 37సంవత్సరాలు అనే కార్మికుడు పనిచేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తుపై నుండి పడి అక్కడికక్కడే చనిపోయిన కార్మికుని కుటుంబానికి ఎక్స్రేషియా 50 లక్షలు రూపాయలు ఇవ్వాలి.అలాగే దహన సంస్కారాల కింద లక్ష రూపాయలు ఇవ్వాలని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు జి సత్యనారాయణ రెడ్డి తోకల రమేష్ డిమాండ్ చేశారు. అలాగే డెడ్ బాడి బీహార్కు ట్రాన్స్ఫోర్టింగ్ ఖర్చులు ఇవ్వాలిఅతని కుటుంబంలో ఎన్ టిపిసిసి లో కాంట్రాక్టు కార్మికునిగా లోకేషన్లో పని ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఎన్ టి పి సి యాజమాన్యానికి వస్తున్న గొప్ప గొప్ప అవార్డుల వెనుక కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలు దాగి ఉన్నాయి అనే విషయం ఈ ఘటన ద్వారా రుజువు అవుతున్నది. యాజమాన్యానికి అవార్డుల మీద ధ్యాసే తప్ప రక్షణ చర్యల అమలుపై లేదు. ఇప్పటికైనా ఎన్టిపిసి యాజమాన్యం జరుగుతున్న ప్రమాదాలపై చిత్తశుద్ధితో సమీక్ష నిర్వహించాలని బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు డిమాండ్ చేస్తున్నదని పేర్కొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్ /జూన్ 12 అక్షరంన్యూస్:** నర్సంపేట పట్టణంలోని జడ్పీఎస్ఎస్ మోడల్ యుపిఎస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాలను నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ జడ్పీ పిఎస్ ప్రధానోపాధ్యాయులు శాంతి కుమారి, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు ఎన్ సదాశివే పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేసిందని పాఠశాలల అభివృద్ధికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో 2500 కోట్ల రూపాయలతో పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేస్తున్నారని పాఠశాల ప్రారంభోత్సవం రోజునే పాఠ్యపుస్తకాలు దుస్తుల పంపిణీ చేయడం జరుగుతుందని విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వెంగళ సంధ్య, దోమ్మటి రమాదేవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాత శ్యాంప్రసాద్, మామిళ్ల మురళి, ఎన్ నందగోపాల్, కుమారస్వామి, జెట్టి రవి, సురేందర్, శ్రీలత, సుజాత, వజ్రం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన వేసవి శిక్షణ తరగతులు..



**- బాల బాలికలను అభినందించిన**
**మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతరాములు**

**ఖమ్మం/ వైరా జూన్ 12 (అక్షరంన్యూస్):** వేసవి ఉచిత కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమం భద్రాద్రి మాస్టర్ ఆర్ అండ్ స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జి రఘు కరాటి మాస్టర్ నిర్వహించిన కార్యక్రమం ఈ కార్యక్రమానికి హాజరైన వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు కాంగ్రెస్ నాయకులు వనితి సైదులు టీచర్ రాంబాబు తెలంగాణ సీనియర్ కరాటే మాస్టర్ శేఖర్ పాల్గొని కరాటే నేర్చుకునే విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు వారికి బహుమతులు అందజేశారు. కరాటే నేర్చుకున్న బాల బాలికలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరాటే మాస్టర్ రఘు ను అభినందించారు.

